## గౌరవ న్యాయమూర్తి శ్రీ కె.సురేందర్

## క్రిమినల్ పిటిషన్ నెం. 392/2022

**ఉత్తర్వు:**

1. ఐపిసి 34లో చదువబడు సెక్షన్ 306 క్రింద నేరముపై, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, పెద్ద పల్లి యొక్క, పిటిషనరు– నిందితుడు నంబరు.2 పై ఎస్.సి.నం250/2021లో చర్యలను రద్దు చేయవలెనని ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ దాఖలు చేయబడినది.

2. పెద్దపల్లి, సర్వశిక్షా అభియానుకు చెందిన విద్యాశాఖలో, ఇ–రమేష్ అను (మృతుడు) తను డి.ఎల్.ఎమ్.టి. (జిల్లా స్థాయి పర్యవేక్షణ బృందములో)లో పని చేయుచుండెను మరియు 10–01–2019న సెక్టోరియల్ ఆఫీసరుగా పదోన్నతి పొందెను, సదరు హోదాలో, పెద్ద పల్లిలో ఒక నెల పని చేసెను.ఏ–1 జె.పద్మ, జి.సి.డి.ఓ (ఆడ శిశివు వికాసాధికారి) అతనిని అదే పనిగా దూషించుచుండేది మరియు అతనికి పదోన్నతి వచ్చినప్పటికీ డి.ఎల్.ఎమ్.టిగా పని చేయమని కూడా అడిగేది, మరియు చాలాకాలం మానసికంగా హింసించేది మరియు బెదిరించినది.చనిపోటానికి మూడు నెలల ముందు, ఎ.ఎస్.పి.డి. (అదనపు రాష్ట్ర ప్రణాళిక డైరెక్టరు)గా పని చేస్తున్న పిటిషనర్/ఎ–2ను, మృతుడు వెళ్లి కలిసెను.మృతుని చూసి,' నువ్వేనా రమేష్' అని ప్రశ్నించెను మరియు 'ఇక్కడికి గడ్డి పీక వచ్చావా, అని కూడా అడిగెను.ఎ–1 హింసించు చుండగా, మరియు సదరు పిటిషనర్ను కలువగా, పిటిషనరు

ఆవమానించెను.

3. 09-08-2019న మృతుడు గోదావరి నదిలో మునిగి ఆత్మహత్య చేసుకోనెను.మృతునికి చెందిన చేతి సంచి కనుగొనబడింది మరియు ఆ చేతి సంచిలో ఆత్మహత్య చీటి కనుగొనబడింది. సదరు ఆత్మహత్య చీటిలో జి.సి.డి.ఓగా పని చేస్తున్న ఎ-1, మృతుడు అర్హుడైనప్పటికి ఖాళీగా సెక్టోరియల్ ఆఫీసరు కొలువు తనకు ఇవ్వకుండా తనను వేదిస్తున్నట్లుగా రాయబడి ఉన్నది.తనకు కావల్సిన అర్హతలున్నప్పటికీ, మృతునికి ఆ కొలువు దక్కనీయకుండా చూడడంలో ఎ-1 బాద్యుడు ఆత్మహత్య చీటిలో ఇంకా ఏమని, పేర్కొన్నబడిందంటే చావును ఏడు నెలల ముందు, ఏదో ఒక కారణంగా అతన్ని దూషించే వాడు.ఇంకా, ఎ-1, ఎ-2తో అక్రమ సంబంధం కల్గియున్నాడని ఆరోపించబడినది.

4. అటువంటి ఆత్మహత్య చీటి ఆధారంగా పోలీసులచే దర్యాప్తు చేయబడింది మరియు మృతుని ఆత్మహత్యకు ప్రేరేపించినట్లుగా ఎ-1 మరియు ప్రస్తుత పిటిషనరు /ఎ-2లు ఇద్దరిపై ఆరోపించుచూ ఆరోపణ పత్రము దాఖలు చేయబడినది.

5. పిటిషనరు హైదరాబాదులో పని చేస్తున్నట్లు మరియు ఆత్మహత్య చీటి ప్రకారం, తనను మృతుడు ఒక పర్యాయం కల్సినట్లుగా, పిటిషనరు అతనిని ఎందుకు వచ్చావని వ్యగ్యంగా అడిగినంత మాత్రాన ఆత్మహత్యకు ప్రేరేపించినట్లుగా కాదు.

తన వాదనకు దన్నుగా, ఎస్.ఎల్.పి.(క్రిమినల్) నంబరు.4512/2019 నుండి వెలువడిన

క్రిమినల్ అప్పీలు నంబరు.1164/2021లోని తేది.05-10-2021 గల, జియో వర్గీస్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ రాజస్థానులో గౌరవ సుప్రీం కోర్టు యొక్క తీర్పుపై ఆధారపడెను.

6. మరో ప్రక్క, పిటిషనరు ఎ-1తో అక్రమ సంబంధం కల్గియున్నాడనియు, ఏడు నెలలు పైగా కాలం పాటు నిరవధికంగా మృతుని వేదించుచున్నదనియు మరియు అతను పిటిషనర్ను కలవడానికి వెళ్లగా అతను,చెడుగా మాట్లాడిన కారణంగా, అవమానపడి, మృతుడు ఆత్మహత్య చేసుకొనెననియు, ప్రాజ్ఞ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నివేదించెను.స్పష్టంగా అది ఆత్మహత్య చేసుకొనుటకు ప్రేరేపించు నేరమే మరియు విచారణ కోర్టు మాత్రమే సాక్షులను పరీక్షించిన మీదటనే నిర్ణయానికి రావల్సియుండును.ప్రారంభ దశలో, చర్యలకు కొట్టివేయుట ఈ కోర్టుకు సరియైన నిర్ణయము కాదు.

7. అతను ఎ.ఎస్.పి.డిగా పని చేస్తుండగా, మృతుడు పిటిషనరు/ఎ-2ను కలిసెను మరియు అతను, అతన్ని (ఇక్కడికి గడ్డి పీకడానికి వచ్చావా) అని వ్యగ్యంగా మాట్లాడినది పిటిషనరుకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యము.

వ్యావహారిక భాషలో ఒక వ్యక్తి సరియైన కారణం లేకుండా మరో వ్యక్తిని కలవడానికి వచ్చినప్పుడు, ఈ పదజాలాన్ని అవమాన పర్చే విధంగా వాడతారు. ఒప్పుకున్నట్లు గానే, మృతుడు పిటిషనర్ను కలసిన, సదరు సంఘటన,ఆత్మహత్య/మరణముకు మూడు నెలలు ముందు జరిగినది.

8. మృతుని ఆత్మహత్యకు మూడు నెలలు ముందు, పిటిషనరు యొక్క ప్రతికూల వ్యాఖ్యలు, ఐపిసి సెక్షన్–107 క్రింద దుష్ప్రేరణ యొక్క నిర్వచనం క్రిందికి వచ్చునని ఏవిధం గాను చెప్పజాలము ఐపిసి సెక్షన్ 107 క్రింది విధంగా చదువబడును:

> "107. ఒక నేరము చేయుటకు ప్రోత్సహించుట ఒక వ్యక్తి
> - ఒక పనిని చేయుటకు ఎవరైనా వ్యక్తిని పురిగొల్పినచో; లేక
> - ఏదేని కుట్రననుసరించి చట్టవిరుద్ధమైన ఒక చర్య లేక చర్యలోపము జరిగినచో, లేక ఆ చర్య జరుగుట కొరకు, ఆ నేరమును చేయుటకు జరిగిన కుట్రలో ఒక వ్యక్తి గాని లేక అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులతో గాని భాగస్వామి అయినచో; లేక
> - ఒక పని చేయుటలో ఏదేని చర్య లేక చట్ట విరుద్ధమైన చర్యాలోపము ద్వారా ఉద్దేశ్య పూర్వకముగా సహకరించినచో, అట్టి వ్యక్తి ఆ పని చేయుటకు ప్రోత్సహించెనని చెప్పవచ్చును."

9. ఒక చర్య చేపట్టుటకు, ప్రేరేపించుట, రెచ్చగొట్టుట, ఊదేకపర్చుట లేక ప్రోత్సహించుటలు దుష్ప్రేరణ చేయుట ఒకరు లేక ఎక్కువ వ్యక్తులతో కుట్రలో పాల్గొను చర్య మరియు వేరొక వ్యక్తిని అటువంటి చర్యను చేయుటకు ప్రేరేపించుట కూడా శిక్షింపదగినదే.ప్రస్తుత కేసులో ఎ–1 పెద్దపల్లిలో పనిచేయుచుండగా, పిటిషనరు హైదరాబాదులో పని చేయుచున్నాడు, ఈ ప్రాంతములు దాదాపు 200 కి.మీ. దూరంలో ఉన్నాయి అతనిని, ఏదు నెలలుగా ఎ–1, ప్రతికూల వ్యాఖ్యలు చేయుట ద్వారా వేదించుచున్నట్లు మరియు అతనిని ధూషించుచున్నట్లు ఒక ప్రస్థావన ఉన్నప్పటికే పిటిషనరుతో మృతుని కలయిక ఆత్మహత్య చేసుకున్న సంఘటనకు మూడు నెలల ముందు

జరిగింది.

మరియు అది ఏక మాత్ర సందర్భము, ఎ1 మరియు ఎ2లు మృతుని ఆత్మహత్య చేసుకొనుటకు, ప్రేరేపించు లేక రెచ్చగొట్టు కుట్రలో పాల్కొన్నట్లు, ఏవిధమైన ఊహ ద్వారా చెప్పలేము.

10. ఒక వ్యక్తి ప్రోత్సహించు మానసిక ప్రక్రియ లేక ఉద్ధేశ్య పూర్వకంగా, అటువంటి చర్యకు పాల్పడుటకు అటువంటి వ్యక్తిని ప్రోత్సహించుటలు దుష్ప్రేరణలో భాగముఆత్మహత్యకు, పిటిషనరు యొక్క కింద పర్చు చర్యకు కాలం రీత్యా చాలా దూరం ఉన్నది మరియు అది రెచ్చగొట్టు చర్యగా లేక, మృతుని ఆత్మహత్యకు, దుష్ప్రేరణలో ఎ1 యొక్క కుట్ర గాను చెప్పలేము.

11. పైన పేర్కొన్న చర్యలో, మృతుడు ఆత్మహత్య చేసుకోవటానికి దుష్ప్రేరణ ప్రక్రియలో, పిటిషనరు, ఎ–1తోపాటుగా ఏ రకంగాను పాల్గొన్నట్లుగా, ఊహించుట లేక బలమైన అనుమానించుటకు, పిటిషనరుకు వ్యతిరేకంగా ఎటువంటి కేసు లేదు.

12. ఫలితంగా, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, పెద్ద పల్లి నందలి, పిటిషనరు/ఎ2 కి వ్యతిరేకంగా ఎస్.సి.నెం.250/2021 లోని చర్యలు ఇందుమూలంగా రద్దు చేయబడినవి.

13. ఆ ప్రకారంగా, క్రిమినల్ పిటిషన్ స్వీకరించబడినది. ఆ క్రమంలో, ఏవైనా ఇతర పిటిషన్లు ఉంటే అవి ముగించబడినవి.

---

**గౌరవ న్యాయమూర్తి శ్రీ.కె.సురేందర్**

తేదీః 10.03.2023.

**గౌరవ న్యాయమూర్తి శ్రీ.కె.సురేందర్**

క్రిమినల్ పిటిషన్ నెం. 392/2022

తేదీః 10.03.2023